RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | శుక్రవారం | 2.8.2024

సంపుటి : 1 | సంచిక : 337 | పేజీలు : 4 | వెల : రూ. 5/-



# అందుకే దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది : రేవంత్ రెడ్డి

హైదరాబాద్ **(ప్రభాత సూర్యుడు) :** వృత్తి నైపుణ్యం లేకపోవడం వల్ల దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకే అందరికీ అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేబోతున్నామని ప్రకటించారు. ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు తీసుకువచ్చి.. వ్యవసాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని సీఎం వ్యాఖ్యానించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. గురువారం నాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**నైపుణ్యం ఉన్నవారి కొరత ఉంది..**

దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్స హించారని వివరించారు. దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లో ఐటీ రంగ అభివృద్ధికి ఆనాడు రాజీవ్ గాంధీ పునాదులు వేశారని గుర్తుచేశారు. ప్రపంచంలో మార్పులకు అను గుణంగా మన విధానాల్లో కూడా ఆ మార్పులు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

**17 కోర్సులను ప్రవేశపెట్టబోతున్నాం**

"యంగ్ ఇండియా పత్రిక మహాత్మాగాంధీ మొదలు పెట్టారు. మహాత్మాగాంధీ స్ఫూర్తితో యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పించడమే స్కిల్స్ యూనివర్సిటీ ఉద్దేశం. స్కిల్స్ యూనివర్సిటీపై ప్రధాన ప్రతిపక్ష నాయకులు సూచనలు ఇస్తే సంతోషించేవాళ్లం. కానీ వారు సభకు రాలేదు.. వచ్చిన వారు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. స్కిల్స్ యూనివర్సిటీలో 17 కోర్సులను

మిగతా 2లో...

## బ్యాంక్‌లో అక్రమాలు.. బినామీల పేర్లతో రుణాలు.. ఈడీ సోదాల్లో విస్తుపోయే నిజాలు

మహేష్ కో–ఆపరేటివ్ బ్యాంకు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. ఓసారి బ్యాంకు సర్వర్ హ్యాక్ చేసి సైబర్ నేరగాళ్లు కోట్లు కొట్టేస్తే.. ప్రస్తుతం బ్యాంకు అధికారులే అక్రమాలకు పాల్పడిన ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. హైదరాబాద్‌లోని మహేష్ కో–ఆపరేటీవ్ బ్యాంకులో రూ.300 కోట్ల నిధుల గోల్‌మాల్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండు రోజులుగా ఈడీ అధికారులు చేస్తున్న సోదాల్లో విస్తుపోయే నిజాలు బయట పడ్డాయి. బ్యాంక్ ఉద్యోగులు కుమ్మక్కై భారీ అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమికంగా తేలింది. పూర్తిస్థాయిలో విచారణ చేస్తే అసలు విషయాలు మరిన్ని బయటపడే అవకాశాలు ఉన్నాయి. బ్యాంక్‌కు సంబంధించిన నిధులను భారీగా దారిమళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈడీ అధికారులు మహేష్ బ్యాంక్‌లో సోదాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

## నిండుసభలో మహిళల పట్ల వారి వ్యాఖ్యలు అత్యంత అవమానకరం



హైదరాబాద్, **(ప్రభాత సూర్యుడు) :** తెలంగాణ శాసనసభలో మహిళా నేతల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు గాను వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా

మిగతా 2లో...



## వయనాడ్ విలయానికి కారణమదే

### బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు

తిరువనంతపురం **(ప్రభాత సూర్యుడు) :** కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ

మిగతా 2లో...

## బండ్ల ఇంటికి మంత్రి జూపల్లి

### - పార్టీలోనే కొనసాగాలని బుజ్జగింపులు



హైదరాబాద్,ఆగస్ట్ 1: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లారు. ఆయన తిరిగి భారాసలోకి వెళ్తారనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో బుజ్జగించేందుకు మంత్రి వెళ్లినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల నియోజకవర్గం నుంచి భారాస అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల భారాస కార్యనిర్వాహక

మిగతా 2లో...

## వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక

### బాధితులకు పరామర్శ



తిరువనంతపురం**(ప్రభాత సూర్యుడు) :** కొండచరియలు విరిగిపడటంతో కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలోని రెండు గ్రామాలు తుడిచిపెట్టుకుపోవడంతో ఆత్మీయులను కోల్పోయిన బాధలో బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారికి భరోసాని వ్వడానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆగస్టు 1న వయనాడ్‌లో పర్యటించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వయనాడ్ పర్యటన వాయిదా పడిన ఒక రోజు తర్వాత రాహుల్,ప్రియాంకగురువారం మధ్యాహ్నం కేరళకు చేరుకున్నారు. ఇరువురు నేతలు కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను సందర్శించారు. ఇరువురు ఉదయం 9.30కు కన్నూర్

మిగతా 2లో...

## అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం


- స్కిల్ వర్సిటీ ద్వారా 2లక్షల ఉద్యోగాలు భర్తీ
- అసెంబ్లీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లు
- ఉద్దేశ్యాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, **(ప్రభాత సూర్యుడు) :** అతిత్వరలో జాబ్‌క్యాలెండర్ ప్రకటి స్తామని తెలంగాణ మంత్రిశ్రీధర్‌బాబు తెలిపారు. స్కిల్‌వర్సిటీద్వారా రాబోయే రోజుల్లో2లక్షల ఉద్యోగాలుభర్తీచేస్తామని చెప్పారు. శాసనసభలో'యంగ్ ఇండి యా స్కిల్‌యూనివర్సిటీ'బిల్లునుమంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. 2లక్షల ఉద్యోగాలు కల్పించినామరో20లక్షల మంది

మిగతా 2లో...

## ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో చెప్పా



న్యూఢిల్లీ, **(ప్రభాత సూర్యుడు) :** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్పందించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ... గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణపై ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అది ఏపీలో అమలు అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం తమకు ఉందని

మిగతా 2లో...

## ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం

- గతంలోనే కెసిఆర్ వర్గగీకరణకు మద్దతు ఇచ్చారు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్, ఆగస్ట్1 : ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీక రణ అంశంపై సర్వోన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ పక్షాన స్వాగతిస్తున్నామని.. హర్షం వ్యక్తం చేస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై హరీశ్‌రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణపై తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే

మిగతా 2లో...

# సంపాదకీయం

## తల్లుల గర్భశోకం, దయలేని లోకం!

హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హానియేను టెహరాన్‌లో ఆయన బస చేసిన చోటనే రాకెట్ దాడితో హత్య చేశారు. ఇది దుర్మార్గమైన యూదు ఉన్మాద హత్య అని హమాస్ చెబుతోంది. ఇంకా ఒప్పుకోలేదు కానీ, ఇది ఇజ్రాయిల్ చేసిన హత్యే అని తెలిసిపోతోంది. ప్రపంచంలో చెడును తగ్గించడానికి ఇదే సరైన పద్ధతి అని ఇజ్రాయిల్ మంత్రి ఒకరు ట్వీట్ చేశారు కూడా. పాలస్తీనా పోరాట చరిత్రలో ఇటువంటి హత్యలు పెద్ద ఆశ్చర్యం ఏమీ కాదు. కానీ, ఇటువంటి బోరవిరుపు, అంతర్జాతీయ సమాజాన్ని ఖాతరు చేయని తనం మాత్రం పశ్చిమాసియా సంఘర్షణలోనే కాదు, ప్రపంచమంతటా కూడా పెరిగిపోతున్న ధోరణి. ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకారానికని హానియే ఇరాన్ వెళ్లారు. మన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పాటు హానియే కూడా ఆ వేడుకలో పాల్గొన్నారు. ప్రమాణకార్యక్రమం తరువాత అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. ఒకపక్కన శాంతిచర్చలు జరుగుతుండగా, అమెరికా ఎన్నికల్లో సైతం పాలస్తీనా సమస్య ప్రముఖ అంశంగా పరిణమిస్తుండగా, ఈ హత్య జరిగింది. దీనికి గొలుసుకట్టు పర్యవసానాలు అనేకం ఉంటాయి. ఈ ఏడు గ్లోబల్ రాజకీయాలు మరింత ఉద్రిక్తం అవుతాయి. చంపుతామని ఇజ్రాయిల్ ముందే చెప్పింది. చిట్టచివరి హమాస్ సభ్యుడిని చంపేవరకు వదిలిపెట్టబోమని చెబుతూనే ఉంది. ఇక అధినేతను వదులుతుందా? ఏ టర్కీలోనో, ఖతార్‌లోనో ఉండగా చంపవచ్చుకదా? ఎందుకు చేయలేదు? పోయిన ఏడాది అక్టోబర్ 7నాడు హమాస్ చేసిన హత్యాకాండ వెనుక ఇరాన్ దన్ను ఉందని ఇజ్రాయిల్‌కూ, లోకానికీ కూడా తెలుసు. ఇరాన్ గడ్డ మీదనే, హమాస్ నేతను చంపి చూపించాలని ఇజ్రాయిల్ అనుకున్నది. 'గుస్ గుస్ కే మారా' అని తన గురించి నాయకుడు, నాయకుడి గురించి ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్న రోజుల్లో, ఇజ్రాయిల్ చర్య సాహసోపేతమైనదిగా, 'మగతనానికి' ఆనవాలుగా కనిపించడంలో ఆశ్చర్యం ఉండదు. ఇజ్రాయిల్ మొదటి నుంచీ దాదాపుగా ఇంతే, 1948లో, 1967లో కూడా ఆ దేశానిది క్రూరమైన తెంపరి తనమే. ఐక్యరాజ్యసమితిని కానీ, ప్రపంచ దేశాల అభిప్రాయం కానీ లెక్కచేయకపోవడమే దాని నైజం. అప్పుడప్పుడు మాటవరసకు పాలస్తీనాకు న్యాయం గురించి, రెండుదేశాల పరిష్కారం గురించి మాట్లాడుతూ, చేతల్లో మాత్రం ఇజ్రాయిల్‌ను పెంచి పోషించింది అమెరికాయే. సోవియట్ రష్యా విచ్ఛిన్నమయిన తరువాత, ఇజ్రాయిల్ ప్రాధాన్యం, దుందుడుకుతనం మరింత పెరిగాయి. ఓస్లో ఒప్పందం ద్వారా పాలస్తీనా ఉద్యమం రెండడుగులు కిందికి దిగినా, ఇజ్రాయిల్ దాన్ని గౌరవించలేదు. మొత్తంగా దేశమంతటినీ యూదుల సెటిల్‌మెంట్లతో నింపేసి, పాలస్తీనా జీవితాలను అతిచిన్న భూభాగంలో శరణార్థి శిబిరాలకు, లేదా కిక్కిరిసిన జనావాసాలకు పరిమితం చేయడం దాని లక్ష్యంగా ఉంది. ఇజ్రాయిల్ దక్షిణ సరిహద్దులో ఉన్న ఎడారి ప్రాంతంలోకి గాజావాసులను పూర్తిగా తరిమేసి, వారిని అక్కడే ఉంచడం పరిష్కారమన్న జియోనిస్టుల ప్రతిపాదనకు ట్రంప్ ప్రభుత్వం వంతపాడింది కూడా. మరోపక్క, ఆరంభంనుంచి పాలస్తీనా పక్షాన ఉన్నదేశాలు ఒక్కొక్కటిగా జారిపోవడం మొదలుపెట్టాయి. చిట్టచివరగా సౌదీ అరేబియా కూడా ఇజ్రాయిల్‌తో సంబంధాలు పెట్టుకోబోతున్నప్పుడు, దానిని నివారించడానికి హమాస్ గత అక్టోబర్‌లో హంతక దాడులు చేసింది. హమాస్ 1100 మంది ఇజ్రాయిలీలను చంపగా, అందుకు ప్రతిగా ఇజ్రాయిల్ 40 వేల మంది పాలస్తీనియన్లను చంపింది. ఈ లెక్క ఇంకా పెరుగుతోంది. హానియే హత్య తరువాత ఏం జరుగుతుంది? ఈ ఘాతుకానికి జవాబు తప్పక ఇస్తామని హమాస్ సహజంగానే అంటుంది, అంది. ఇరాన్ కూడా బాధ్యులను కనుగొని చర్యలు తీసుకుంటామని అంది. హమాస్ ఎంతగా ప్రతికూల ప్రచారానికి లోనయిందంటే, ఈ చర్యను నేరుగా ఖండించేందుకు ప్రపంచ నేతల్లో చాలా మందికి నోరు రావడం లేదు. ఒకపక్క చర్చలు జరుగుతుండగా, ఇదేమిటని శాంతిప్రక్రియలో పాలుపంచుకుంటున్న ఖతార్ బాధపడింది. చైనా మాత్రం హత్యను తీవ్రంగా ఖండిస్తూ, తక్షణం కాల్పుల విరమణ జరగాలని కోరింది. తనకు ఎటు వంటి సంబంధం లేదని అమెరికా చేతులు దులుపుకుంది. హమాస్, హిజ్బొల్లా వంటి సంస్థల వెనుక ఇరాన్ ఉంటే, ఇజ్రాయిల్ చర్యల వెనుక అమెరికా ఉండాలి కదా? బైడెన్ ప్రభుత్వం ఎంతటి అవకాశవాద వైఖరితో వ్యవహరించి, ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిలిచినా, రెండు దేశాల పరిష్కారం మీద, గాజాలో కాల్పుల విరమణ మీద సూత్రప్రాయంగా ఆమోదంతో ఉన్నది. ఒక సందర్భంలో 2000 పౌండ్ల బాంబులను పంపడానికి నిరాకరించింది కూడా. మునుపెన్నడూ లేని విధంగా అమెరికాలో పాలస్తీనాకు మద్దతు పెరిగింది. ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. మరి తన పెద్దన్న దేశానికి ఇబ్బందికరమైన పని ఇజ్రాయిల్ ఎందుకు చేస్తుంది? ఇజ్రాయిల్ ప్రస్తుత తీవ్రవాదానికి అమెరికా అండలో కాక, మరెక్కడైనా మూలాలు ఉన్నాయేమో చూడాలి. బహుశా, ప్రపంచ వ్యవస్థలో ఇప్పుడు ఏకధ్రువత కూడా చెదిరిపోవడం వల్ల పెద్ద దేశాలతో పాటు, కొంత బలమూ బలగమూ ఉన్న అనేక చిన్నా చితకా రౌడీ దేశాలు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయనిపిస్తుంది. కాకపోతే, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ అమెరికన్ కాంగ్రెస్‌లో మాట్లాడిన తీరు ఏమిటి? ఒక పక్కన బైడెన్ అతనితో శాంతి చర్చల ప్రక్రియ గురించి మాట్లాడుతుంటే, గాజా మీద బాంబుదాడులు పెంచడమేమిటి? ఇద్దరూ కూడబలుక్కుని చేశారనుకోవడానికి కూడా లేదు. తాను నష్టపోతూ అందుకు అమెరికా ఎందుకు సిద్ధపడుతుంది? ఏ విలువలూ విధానాలూ లేకుండా పోయిన అంతర్జాతీయ రాజకీయాలలో, పాలస్తీనా సమస్య ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి కొనసాగుతున్న పురాతన అంశం. భారతదేశం సంగతే చూద్దాము. ఇప్పటికీ అధికారికంగా పాలస్తీనాకు రెండు దేశాల పరిష్కారాన్ని భారత్ కోరుకుంటుంది.

## అందుకే దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది

ప్రవేశపెట్టబోతున్నాం. స్కిల్స్ యూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ఏడాదికి రూ.50వేలు నామమాత్రపు ఫీజుతో కోర్సుల శిక్షణ అందించనున్నాం. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఉచితంగా అందిస్తాం. ఈరోజు సాయంత్రం స్కిల్స్ యూనివర్సిటీకి భూమిపూజ చేసుకోబోతున్నాం. ఈ సంవత్సరం 6కోర్సులకు రెండువేల మందికి అడ్మిషన్స్‌కు అవకాశం ఇస్తున్నాం. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయి. భవిష్యత్‌లో జిల్లాల్లోనూ కళాశాలలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే ఆలోచన చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం

ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ప్రభుత్వ పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు కొరవడ్డాయి. వారిలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామిక వేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించాం. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నాం అని అన్నారు. విదేశాలకు వెళుతున్న విద్యార్థులు సరైన స్కిల్స్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, అది గమనించి సిఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారని అన్నారు. అన్ని కోర్సులు 50 శాతం ప్రాక్టికల్ కాంపోనెంట్ కలిగి ఉంటాయి. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పిస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తుంది. 2024-25 సంవత్సరంలో 2వేల మంది విద్యార్థులకు.. వచ్చే ఏడాది 10వేల మందికి శిక్షణ ఇస్తాం. ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ కోసం శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నాం అని మంత్రి తెలిపారు. నిరుద్యోగులు, యువతలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామికవేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించామని.. రాష్ట్రంలో 'యంగ్ ఇండియా స్కిల్ యూని వర్శిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో 4 వేల ఎకరాల్లో నగరం రూపుదాలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడారు. రాజధానిలో మరో నూతన నగరం నిర్మిస్తామని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఇలా 3 నగరాలున్నాయని.. ముచ్చర్ల నాలుగో నగరంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. అక్కడ ఆరోగ్య, క్రీడా హబ్స్‌తో పాటుగా.. మెట్రోతో అనుసంధానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకూ పలు రంగాలపై నూతన విధానాలు రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఏర్పాటు చేసే నగరంలో వైద్య సేవల నుంచి ఉపాధి వరకూ అన్నీ లభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. మరోవైపు, తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గురువారం బీఆర్ఎస్ నేతలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి అసెంబ్లీలో బుధవారం మహిళలపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఓ వైపు ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెడుతున్నా.. ఇంకోవైపు బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అటు, బుధవారం నాటి అంశంపై మాట్లాడేందుకు అవకాశం అడిగిన బీఆర్ఎస్ మహిళా నేతల విజ్ఞప్తిని స్పీకర్ తిరస్కరించారు.

## బండ్ల ఇంటికి మంత్రి జూపల్లి

అధ్యక్షుడు కేటీఆర్‌తో ఆయన భేటీ కావడంతో పార్టీ మారతారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి మంత్రి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్‌లో చేరిన అనంతరం స్థానికంగా ఆ పార్టీ నేతలతో ఎమ్మెల్యేకు సమస్యలు ఎదురయ్యాయని తెలుస్తోంది. గద్వాల కాంగ్రెస్ నాయకులు కొందరు కృష్ణమోహన్‌రెడ్డి చేరికను బహిరంగంగానే వ్యతిరేకించారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో సమన్వయం లోపించి... కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యే తాజాగా భారాసలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. భారాసను వీడిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా తిరిగి సొంత గూటికి చేరతారని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## నిండుసభలో మహిళల పట్ల వారి వ్యాఖ్యలు అత్యంత అవమానకరం

ప్రవర్తించారని... వారి ప్రవర్తన తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. వెంటనే మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి సీఎం, డిప్యూటీ సీఎంలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా అని చెప్పుకొచ్చారు. ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తోందన్నారు. కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని.. వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు మహిళ సభ్యులపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు కేటీఆర్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే..

## వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక.. బాధితులకు పరామర్శ

విమానాశ్రయంలో దిగి రోడ్డు మార్గంలో వయనాడ్‌కు వెళ్లారు. మధ్యాహ్నానికి చూరల్‌మల చేరుకున్నారు. వీరి వెంట ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, అలప్పుజా ఎంపీ కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు. కొండచరియలు విరిగిపడిన ప్రదేశంతో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజ్, మెప్పాడిలోని రెండు సహాయ శిబిరాలనూ సందర్శించారు. చూరల్‌మలలో ఒక్కచోటే 250 మందికి పైగా మరణించగా.. 200 మంది గాయపడ్డారు. జులై 30 తెల్లవారుజామున వయనాడ్‌లోని ముండక్కై, చురల్‌మలలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి విధ్వంసం సృష్టించాయి. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మృతదేహాలపై పడ్డ బండరాళ్లను అడ్డుతొలగించడానికి యంత్రాలసాయంతో సహాయక చర్యలు చేపట్టారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందిన రాహుల్ గాంధీ 2024 ఎన్నికల్లో కూడా ఇక్కడి నుంచి మళ్లీ గెలుపొందారు. అయితే ఆయన గత ఎన్నికల్లో యూపీలోని రాయబరేలి నుంచీ పోటీ చేశారు. రెండింట్లో ఒక సీటునువదులుకోవాల్సిరావడంతోరాహుల్.. వయనాడ్ సీటుకి రాజీనామా చేశారు. ఈ ఎంపీ స్థానంలో ప్రియాంక గాంధీ పోటీ చేయాలని భావిస్తున్నారు.

## వయనాడ్ విలయానికి కారణమదే

పెరుగుతోంది. ఇప్పటికే 270కిపైగా మృతదేహాలను బయటకి తీయగా మరో 200లకు పైగా మృతదేహాలు బురదలో చిక్కుకుపోయాయి. కాగా.. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వాగ్వాదం ఇంకా నడుస్తోంది. ఈ క్రమంలో బీజేపీ నేత వీ మురళీధరన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సీఎం పినరయి విజయన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే కేరళ మూల్యం చెల్లిస్తోందని విమర్శించారు. జూలై 23 - 26 తేదీలలో వాతావరణ శాఖతోపాటు కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్లు పంపిందని, ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉండాలని ప్రభుత్వానికి సూచించిందని అన్నారు. అయితే కేరళ ప్రభుత్వం ఈ హెచ్చరికలను పట్టించుకోలేదని.. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని రాజ్యసభలో వెల్లడించారని తెలిపారు.

గతంలోనే హెచ్చరించిన ఏజెన్సీలు..

వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని గతంలో చాలా ఏజెన్సీలు అప్రమత్తం చేశాయని మురళీధరన్ తెలిపారు. జరగబోయే విషాదం గురించి కేరళ విపత్తు నిర్వహణ అథారిటీ 2020లోనే హెచ్చరించిందని, 4 వేల కుటుంబాలను తరలించాలని సూచించిందని అన్నారు. 'కొండచరియలు విరిగిపడిన ముండక్కై గ్రామంలో 18 కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రదేశాలలో ఒకటిగా జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికలో గుర్తించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ హెచ్చరికలు పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వ సాధారణ విధానం కారణంగా కేరళ ఇప్పుడు మూల్యం చెల్లిస్తోంది' అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

సున్నితమైన ప్రాంతం..

కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతంగా అధికారులు గుర్తించారని మురళీ చెప్పారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో 300కు పైగా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని.. వాటిని తొలగించడంలో కేరళ సర్కార్ విఫలమైందని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నాం

సభా నాయకుడిగా కేసీఆర్ నవంబర్ 29, 2014లో వర్గీకరణ వెంటనే చేయాలని ఆనాడు సభలో తీర్మానం ప్రవేశపెట్టారన్నారు. కేంద్రానికి ఏకగ్రీవంగా వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేసిన పార్టీ బీఆర్ఎస్ అని.. తీర్మానం చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని తీర్మానం కాపీని స్వయంగా కేసీఆర్ తీసుకొని వెళ్లి ఆ నాటి ఉప ముఖ్యమంత్రులు, దళిత నాయకులతో కలిసి ప్రధానిని కలిసి అందజేశా రని గుర్తు చేశారు.అంతే కాకుండా వర్గీకరణ ప్రాధాన్య తను ప్రధానికి కేసీఆర్ వివరించారని.. ప్రధాని ఆ రోజు కూడా చాలా స్పష్టంగా ఇది న్యాయమైన డిమాండ్ అనీ, దీన్ని తప్పకుండా పరిష్కరిస్తామని ఆ రోజు సానుకూలంగా స్పందించారన్నారు. అయితే, వర్గీకరణ పోరాటం సుదీర్ఘమైందని.. ఎన్నో త్యాగాలు జరిగాయన్నారు. ఎంతో మంది ప్రాణాలు అర్పించిన సంగతి మనకు తెలుసునన్నారు. ఇదే గాంధీ భవన్ దగ్గర పెట్రోల్ పోసుకొని ఆ రోజు కొందరు మాదిగలు ఆత్మాహుతికి పాల్పడితే.. అప్పటి ప్రభుత్వం కనీసం వాళ్లను పట్టించుకున్న పాపానపోలేదని మండిపడ్డారు. కానీ, ఆ మాదిగలకు కేసీఆర్.. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వారందరికీ ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకున్న పార్టీ బీఆర్ఎస్, నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. ఆ నాడు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని.. వర్గీకరణ చేయడం లేదని మందకృష్ణ మాదిగ నేతృత్వంలోని గాంధీ భవన్ వద్ద పెద్ద ఎత్తున మాదిగలు ముట్టడికి వచ్చి పోరాటం చేసేందుకు వచ్చిన విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు. ఆ రోజు అమరులైన కుటుంబాలను కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నది తప్ప గతంలో ఉన్న కాంగ్రెస్ పట్టించుకోకుండా అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అంటూ ధ్వజమెత్తారు. ఏదిఏమైనా ఈ సందర్భం చాలా సంతోషమైన సందర్భమన్నారు. దశబ్దాలా కల నెరవేరినటువంటి రోజని.. దాంతోనే ఇవాళ బీఆర్ఎస్ పార్టీ తరఫున సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. అలాగే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లుకు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును తెలుపుతున్నాం. కానీ, నిన్న ఇవాళ సభ జరిగిన తీరు మా హృదయాలను గాయపరిచిందన్నారు. మహిళా శాసనసభ్యులను అవమానించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో చెప్పా...

తెలిపారు. నాటి సందర్భంలో సీఎంగా ఎస్సీ వర్గీకర ణను చంద్రబాబు నాయుడు అమలు చేశారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు న్యాయం వైపు తీర్పు చెప్పిందని.. ధర్మమే గెలిచిందన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలిచినా ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయామని అన్నారు. ఈ విజయం కోసం 30 ఏళ్లు తపనతో కూడిన పోరాటం చేసామన్నారు. ఈ 30 ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈ విజ యం అంకితం చేస్తున్నామన్నారు. ఉద్యమాన్ని దెబ్బ తీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డారన్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమ వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల వైపు, పేద వర్గాలవైపు న్యాయం నిలబడిందన్నారు. ప్రధాన న్యాయమూర్తులతో పాటు, ఇతర న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలబడ్డ ప్రధాని మోడీ, అమిత్ షా, భుజాన వేసుకుని తమవైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్ట్రాల్లో విద్యా, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని... ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు.
- బడి ఈడు పిల్లలు బడులలో ఉండాలి



**ప్రభాత సూర్యుడు - సిద్దిపేట అర్బన్ :**గత నెల జూలై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ -%శ% లో భాగంగా 143 మంది చిన్నారులను రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు మరియు బంధువులకు అప్పగించడం జరిగింది. పిల్లలచె పని చేయించుకుంటున్న సంబంధిత షాపు యజమానులపై కేసులు (11) నమోదు చేయడం జరిగింది. అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ వెల్లడించారు

## అసెంబ్లీ లో సిఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వైఖ్యాలకు నిరసనగా

# సిద్దిపేట లో తెలంగాణ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



ప్రభాత సూర్యుడు - సిద్దిపేట అర్బన్ : సబిత ఇంద్రారెడ్డి పైన అవమానకర వ్యాఖ్యలు తగవు సిద్దిపేట బిఆర్ ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రం లో ఒక ఉన్నతమైన పదవిలో ఉండి అసెంబ్లీ లో ఆడ బిడ్డలు అని చూడకుండా ఇష్టం వచ్చినట్టు అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి కి ప్రజలు తగు సమాధానం చెప్తారు అని సిద్దిపేట పట్టణ కేంద్రం లో %దీ-ూ% నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు జిల్లా కేంద్రంలోని మహిళ, విద్యార్థి,యువజన నాయకులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది

# పేదప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

- ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట - ప్రభాత సూర్యుడు :** పేద ప్రజలకు అన్నివిధాల అండగా ఉంటానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి స్వామి కుమారుడు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రసిద్ధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం 30వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, మారేపల్లి మల్లారెడ్డి, పూస బాలకిషన్, పున్న జగన్, జీనుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, ఎర్ర శేఖర్ గౌడ్, కూనూరు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత
- కల్లూరు బస్టాండు ఆవరణంలో మొక్కలు నాటిన ఎస్ఐ షాకీర్, డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి



**కల్లూరు - ప్రభాత సూర్యుడు :** గురువారం కల్లూరు బస్టాండులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా సంతోషకరమైన రోజులలో ఒక మొక్క నాటాలని తద్వారా సమాజాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ప్రకృతి ప్రకోపానికి గురి కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు విధిగా ఒక్క మొక్కను నాటాలని వారి సందర్భంగా సూచించారు. స్థానిక ఎస్ఐ షాకీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో కల్లూరులో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం హర్షించదగిన విషయమని ఆయన అన్నారు.మొక్కలు ఎక్కువగా నాటకపోవడం వలన కాలుష్య కోరల్లో చిక్కుకొని మానవ మనుగడ కష్టతరమవుతుందని అందుకే ప్రతి పౌరుడు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కల్లూరు బస్టాండ్లో మొక్కలు నాటేందుకు గ్రామపంచాయతీ ఈవో నాగేశ్వర రావు గారి సహకారం మరువలేనిదని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ సాహితి, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా, సిబ్బంది కంచి సాంసన్ , ఫీల్డ్ అసిస్టెంట్ మిద్దె. బాబు గౌడ్ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ పై సుప్రీంకోర్టు చారిత్రకమైన తీర్పు

- రాష్ట్ర ప్రభుత్వాలు ఉపవర్గీకరణ చేసుకునే అధికారం కల్పించింది
- 6:1 మెజారిటీతో ఇచ్చిన సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం తీర్పుతో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ఉప కులాలు సంబరాలు



**కల్లూరు - ప్రభాత సూర్యుడు :** రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ చేయొద్దని ఇచ్చిన తీర్పును కొట్టివేసి వర్గీకరణకు అనుకూలమని ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చారిత్రక తీర్పు ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లన ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈ క్రమంలో గతంలో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీరు కొట్టేసింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల ఎమ్మార్పీఎస్,యం ఈ ఎఫ్,యం యస్ ఎఫ్ నాయకులు పాల్గొని మండల కేంద్రంలోని శాంతినగర్ నుండి ప్రధాన రహదారి పై నినాదాలతో ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిజర్వేషన్లకు సహకరించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాణాసంచలతో సంబరాలు చేసుకొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా రిజర్వేషన్ల కోసం జాతి పోరాటం చేసి అలుపెరుగని నాయకుడిగా ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని జాతి కోసం పనిచేసిన మహా గొప్ప నేత మందకృష్ణ మాదిగకు యావత్ జాతి మొత్తం రుణపడి ఉంటుందని అన్నారు. అణిచివేతకు గురైన ఉప కులాలకు భవిష్యత్తులో విద్య ఉద్యోగ రంగాల్లో వారి పిల్లలకు ఉద్యోగ భవిష్యత్తు అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఏపూరి వెంకటేశ్వరరావు, కొలకపోగు వెంకటేశ్వరరావు, ఇసనపల్లి అశోక్, బొక్క వెంకటేశ్వరరావు,నల్లగట్ల కోటేశ్వరరావు, వేణు,కిన్నెర ఆనందరావు ,ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎం జె ఎఫ్ నాయకులు దాసరి డేవిడ్ రాజ్, గుర్రాల సుధీర్ కుమార్, నల్లగట్ల మధు, మారయ్య, కొండూరి కిరణ్ కుమార్, ఆదూరి కిరణ్, యంగల వెంకటేశ్వర్లు,సురేష్, కొరకప్పు ప్రసాద్, పరిగడుపు రాము ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అధైర్య పడొద్దు : ఎమ్మెల్సీ భరత్



**రామకుప్పం, (ప్రభాత సూర్యుడు) :**గురువారం మండల కేంద్రంలోని ఆకందగానపల్లి కో కన్వీనర్ చంద్రారెడ్డి గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో కుప్పం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ గోరా పరాజయం కావడంతో కార్యకర్తలపై జరుగుతున్నటువంటి తెదేపా నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు దౌర్జన్యాలు చేయడం సమంజసం కాదని వీటన్నిటి కూడా రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి ప్రజలే నిర్ణయిస్తారు కార్యకర్తలు కూడా ఎవరు అధైర్యపడొద్దు పార్టీ క్యాడర్ ఎప్పటికీ అండగా ఉంటుందని కార్యకర్తలకు నాయకులకు మనోధైర్యాన్ని నింపారు కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబు రెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ సుగుణప్ప భయపరెడ్డపల్లి సర్పంచ్ ఆనంద్ సర్పంచ్ విజయ్ నటరాజ్ కేశవరెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన నోముల ప్రవీణ్ కుమార్

- ఎస్సీ వర్గీకరణపై తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీ ప్రస్తావన
- అమలుపై హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**రామన్నపేట - ప్రభాత సూర్యుడు :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేస్తానని ఇచ్చిన హామీకి నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నోముల ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణపై పోరాటం చేస్తే నేటికీ తుది ఫలితం రావడం హర్షణీయం అని, వచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం అమలు విషయం కూడా పారదర్శకంగా జరిగే విధంగా చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- ఉప కులాల వారీగా జనాభా ప్రతిపాదికన అమలు చేయాలి
- ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి



**రామన్నపేట - ప్రభాత సూర్యుడు :**ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ, ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీల యొక్క హక్కుల కోసం పోరాడుతూ ఢిల్లీ వరకు వెళ్లి సుప్రీంకోర్టు లోనే తెల్చుకుంటామని, అక్కడ విజయం సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. సుప్రీంకోర్టు వరకు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఢిల్లీ వరకు వెళ్లి పాత్ర పోషించి, సాధించుకోవడం సంతోషమన్నారు. ఉప కులాల ఉద్యమాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, తొందరపాటు నిర్ణయాలు కాకుండా ఉప కులాల జనాభా ఆధారంగానే లెక్కలు వేసి దాని ఆధారంగానే వెంటనే ముఖ్యమంత్రి ఇట్టి తీర్పును అమలు చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

## నిరసనలతో భగ్గుమన్న జల్ పల్లి మున్సిపాలిటీ

**జల్ పల్లి (ప్రభాత సూర్యుడు) :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపల్ షాహిద్ నగర్ చౌరస్తాలో జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్లు శ్రీ. హమీద్ (షర్ఫుద్దీన్ ), మాజీ ఎంపిటిసి యంజాల జనార్దన్ ఆధ్వర్యంలో... మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని వ్యక్తిగత విమర్శలతో అవమానపరిచిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలుపటం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... నిన్న అసెంబ్లీలో జరిగిన ఘటన చాలా బాధాకరం, ఒక ఉన్నత పదవిలో ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చౌకబారు వ్యక్తిగత విమర్శలు మహిళా శాసనసభ్యుల మీద చేయడం శోచనీయమని అన్నారు. ఇందుకు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరియు తక్షణమే వ్యాఖ్యలు ఉపసంహరించుకుని సబితా ఇంద్రా రెడ్డికి క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు,అదేవిధంగా అసెంబ్లీ రికార్డులను తొలగించాలని స్పీకర్ గారిని కోరుచూ.. శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రితో సహా వారు మాట్లాడుతున్న భాష ప్రవర్తన మీద సభ్య సమాజం చిదరించుకుంటుందని తెలిపారు.



# మందకృష్ణ మాదిగ ఆకాంక్ష నెరవేరింది

-30 ఏళ్ల పోరాటం ఫలించింది

-ఎస్,సి వర్గీకరణ అంశం పై సుప్రీంకోర్టు తుది తీర్పు

-తలకొండపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

**తలకొండపల్లి, (ప్రభాత సూర్యుడు) :** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు,షెడ్యూల్ కులాల వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్ట్ తుది తీర్పు వెలువరించిన దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ తలకొండపల్లి మండల కేంద్రంలోఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా"బీఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పులా మాలలాలు వేసి,బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఫొటోకు పాలభిసెకం చేసి టపాసులు పేల్చి సుప్రీంకోర్టు కు ,, కేంద్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,పోతుగంటి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య,, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ మాదిగ, కుమార్,విజయ్ రాజు ,అశ్వ యాదయ్య, గణేష్, నారాయణ,రాజు,శేఖర్,సురేష్,యాదయ్య,శ్రీశైలం,గిరి,శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

**-నిండు అసెంబ్లీ లో సబితా రెడ్డి పట్ల మాట్లాడిన తీరు బాధాకరం**



**రాజేంద్రనగర్ (ప్రభాత సూర్యుడు) :** సీనియర్ మహిళా శాసన సభ్యురాల్లపై నిండు అసెంబ్లీ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాఖ్యలను మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ కార్య కర్తలు తీవ్రంగా ఖండిస్తూ, తాను చేసిన వాఖ్యలను ఉపసంహరించుకుని తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పడానికి సరియైన సమయం ఇచ్చి తదనంతరం క్షమాపణ చెప్పనందువలన భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు దాదాపు 100 కు పైగా మణికొండ మర్రిచెట్టు కూడలిని అష్ట దిగ్బంధం చేసి నిరసన కార్యక్రమం తలపెట్టినారు, తదుపరి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం తెలంగాణా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం ప్రయత్నం చేయగా రాయదుర్గం పోలీసు సిబ్బంది కల్పించుకోవడంతో దిష్టి బొమ్మ చిందర వందర చేయడమే కాకుండా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారిని అరెస్టు చేయడం జరిగింది ఈ క్రమంలో మణికొండ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, కౌన్సిలర్ నవీన్ కుమార్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, ముత్తంగి లక్ష్మయ్య, డాక్టర్ కీర్తి లతా గౌడ్, సురేఖ, రేఖా, సుమ, ఉపేంద్రనాథ్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, భాను, మల్లపురం శ్రీనివాస్, ఉసేన్, శివ ముదిరాజ్, ఆరిఫ్, ఉదయ్, శివ, మహేష్, ఏ.రమేష్, గురుకుల నవీన్ తది తరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు

**శామీర్ పేట, (ప్రభాత సూర్యుడు) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట, శామీర్ పేట్ లోని గురువారం కళాశాల వైద్యురాలు డాక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో విజయ సాయి హై క్లినిక్ నుండి జె అనిల్ కుమార్, టి కిరణ్ కుమారి తదితర బృందం విచ్చేసి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.



అవసరమైన విద్యార్థులకు కళ్ళజోడు కూడా అందజేస్తున్నట్లుగా ప్రిన్సిపాల్ డా:ఇశ్రత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జులై నెల ఉత్పత్తి- కార్యక్రమాలపై కొత్తగూడెం ఏరియా జిఎం విలేకరుల సమావేశం




**భద్రాద్రి కొత్తగూడెం(ప్రభాత సూర్యుడు) :**కొత్తగూడెం ఏరియా 2024-25 ఆర్థిక సంవత్సరం జులై నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 9.98లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 9.18లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 92% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినదని అదే విధముగా 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జులై వరకు 45.11లక్షల టన్నులకు గాను 41.76లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 93% శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించామని, రోడ్డు మరియు రైల్ ద్వారా 10.91 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, అదే విధముగా 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జులై వరకు 48.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని,ఈ నెలలో జెవిఆర్ఓసి నందు 350 ఎంఎం మరియు కిష్టారం ఓసి నందు 521 ఎం ఎం వర్షపాతం నమోదు అయినందు వలన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించలేకపోయామని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు విలేకరుల సమావేశంలో తెలియజేసారు. కారుణ్య నియామకాల క్రింద ఇప్పటి వరకు 582 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినదని మరియు 64 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినదని కొత్తగూడెం ఏరియాలో 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీని హెచ్ బి ఎల్ ఐ ఆర్ ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న 291 మందికి గాను 230 మంది 2024-25 సంవత్సరమునకు గాను చెల్లింపు చెల్లించడం జరిగిందని మిగిలిన 61 మందికి త్వరలో చెల్లించడం జరుగుతుందని మరియు పదవి విరమణ/బోర్డు మెడికల్/మరణించిన ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపులు వారి వారసులకు డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ప్రాసెస్ పెండింగ్ లో ఉన్నందున లేదా క్వార్టర్ కాళీ చేయని వారి గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేయలేక పోయామని మిగిలిన అందరి గ్రాట్యుటీ మొత్తాలను చెల్లించామని అలాగే క్వార్టర్ కాళీ చేసిన వెంటనే మిగిలిన వారి గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేస్తామన్నారు. అలాగే సిఎంపిఎఫ్ అమౌంట్ అందరికీ (176) చెల్లించామన్నారు. విడో పెన్షన్ 48 క్లైమ్స్ అన్ని క్లియర్ చేశామని తెలియజేయడం జరిగింది. కాంట్రాక్ట్ వర్క్ మెన్ కు ప్రమాద బీమా వర్తించే విధంగా హెచ్డిఎఫ్సి బ్యాంకుతో సింగరేణి వారు ఎం ఓ యు చేసుకోవడం ద్వారా హెచ్డిఎఫ్సి బ్యాంకులో నెలసరి జీతం ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్క కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల పైచిలుకు ప్రమాద బీమా వర్తిస్తున్నందువలన ప్రతి కాంట్రాక్టు కార్మికుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఎం. షాలెం రాజు తో ఎస్ఓ టు జిఎం జివి కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి. రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికెఓసి శ్రీ రమేష్, ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ అండ్ ఎం) టి. శ్రీకాంత్, సీనియర్ పిఓ మజ్జి మురళి, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య, సింగరేణి సేవ సమితి కొ-ఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం: ఎంపీ రవిచంద్ర

- ఈ అంశంపై బీఆర్ఎస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది: ఎంపీ రవిచంద్ర


- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం చేశాం: ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం,(ప్రభాత సూర్యుడు) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి వర్గీకరణకు మద్దతుగా గతంలో ప్రధాని మోడీకి స్వయంగా లేఖ ఇచ్చారు: ఎంపీ రవిచంద్ర ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఈ తీర్పుతో మాదిగలు చేసిన పోరాటం ఫలించిందన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలు ఓట్ల కోసం నాటకాలు ఆడాయని,రాజకీయం చేశాయని, ఎస్సీలను మోసం చేశాయని వ్యాఖ్యానించారు. మా పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాత్రమే ఈ అంశాన్ని రాజకీయంగా కాకుండా సామాజిక న్యాయంలో భాగంగా చూసి సంపూర్ణ మద్దతునిచ్చారని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలి నాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం హోదాలో స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలిసి రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా లేఖ ఇచ్చారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించిన అంశంలో అధికారం రాష్ట్రాలకు అప్పజెప్పడం సముచితంగా ఉంటుందని కేసీఆర్ గతంలో కోరడాన్ని ఎంపీ వద్దిరాజు ప్రస్తావిస్తూ.. అత్యున్నత న్యాయస్థానం కూడా ఇదే పేర్కొనడం హర్షణీయమన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్రాలకు అధికారం కల్పించటం శుభపరిణామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

# రామన్నపేట చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై అసెంబ్లీలో ప్రసంగించడం హర్షనీయం

- కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్



**రామన్నపేట - ప్రభాత సూర్యుడు :**రామన్నపేట మండలంలోని భోగారం, సిరిపురం, వెల్లంకి, మునుగోడు, పోచంపల్లి లో చేనేత కార్మికుల జీవన స్థితిగతుల విషయంలో నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం అసెంబ్లీ లో ప్రసంగించడం హర్షించదగ్గ విషయం అని కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ ఈ సందర్భంగా,అన్నారు. గురువారం నాడు వనస్థలిపరంలో ఏర్పాటు చేసిన చేనేత జౌళి శాఖ ఆర్డిడి, వెంకటేశం పదవి విరమణ సందర్భంగా వీడ్కోలు సభలో వేముల వీరేశం నీ శాలువాతో ఘనంగా సన్మానించడం, జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు వీవర్ సెల్ రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి గోషిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చేనేత కులవృత్తులపై నేతన్న సాధక బాధలపై అసెంబ్లీలో శాసనసభ్యులు మాట్లాడడం గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా వేముల వీరేశం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,పద్మశాలి సంఘం అధ్యక్షులు కోడి పాండునాథ్, రాపోలు గణేష్, పాల్గొనడం జరిగింది.

# రైతుల రుణమాఫి సందేహాలు తీర్చేందుకు వ్యవసాయ శాఖా, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (ప్రభాత సూర్యుడు)** :రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ విషయంలో రైతుల్లో నెలకొన్న సందేహాలు తీర్చేందుకు వ్యవసాయ శాఖా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతు రుణమాఫీ విషయమై రైతులు కొత్వాల ను సంప్రదించగా గురువారం ఆయన స్థానిక వ్యవసాయ శాఖా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖా అధికారులతో కొత్వాల మాట్లాడుతూ రేషన్ కార్డు లేని వారు, ఆధార్ కార్డులో పొరపాట్లు దొర్లి అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ కానీ వారు వివరాలు, వాటి సవరణలు రైతులకు వివరించాలన్నారు. పట్టాదారు పాస్ బుక్ ఉండి కూడా రుణమాఫీ కానీ వారి నుండి డాక్యూమెంట్లు తెప్పించి, నివేదికలు తయ్యారు చేయాలన్నారు. పాస్ బుక్ ఉండి కూడా రుణమాఫీ కానీ రైతులు తమ పాస్ బుక్, ఆధార్ కార్డు సొసైటీ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

**లీడ్ బ్యాంకు మేనేజర్ తో మాట్లాడిన కొత్వాల**

బ్యాంకు ల మధ్య అవగాహనా లేక రుణమాఫీ అయిన రైతుల జాబితాను ప్రకటించడం లేదని, దాని వలన రైతులు అయోమయంలో వున్నారని, వెంటనే మొదటి, రెండు దశల రుణమాఫీ అయిన రైతుల వివరాలను వెల్లడించేలా బ్యాంకు అధికారులను ఆదేశించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ తో అన్నారు. ఈ మేరకు కొత్వాల ఆయనతో ఫోన్ లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖా అధికారి పి.శంభో శంకర్, ఏఈఓ లు భాను, శాంతి, అనురిక, సొసైటీ సీఈఓ జి. లక్ష్మీనారాయణ, డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు గండు భరత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215